# పేదింటి నన్ను కేసీఆర్ అక్కున చేర్చుకున్నడు

- ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో నిలిపిండు
- మిమ్మల్ని చూస్తుంటే గెలిచినంత ఆనందమేస్తున్నది
- కేసీఆర్ ఏం చేశాడు అనేటోళ్లకు నియోజకవర్గ అభివృద్ధే సమాధానం
- ప్రజా ఆశీర్వాద సభలో బడే నాగజ్యోతి




ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

ములుగు, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : లక్షల కోట్ల రూపాయలు ఉంటేనే రాజకీయాల్లో అవకాశాలు రాని ఈ రోజుల్లో సీఎం కేసీఆర్ తనను అక్కున చేర్చుకుని ములుగు బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలిపారని బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ అంటే అసాధ్యాన్ని సు సాధ్యం చేసిన గొప్ప నాయకుడన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ కోట్ల రూపాయలు ఉన్న అభ్యర్థులను వెతుకుతుంటే త్యాగాల కుటుంబ అమరత్వాన్ని ఉన్నత స్థానంలో నిలపడానికి నన్ను కేసీఆర్ ప్రజల ముందు నిలిపారన్నారు. నన్ను దీవించేందుకు సభకు వచ్చిన ప్రజలను చూస్తేంటే సారు ప్రయోగం సఫలమైన ఆనందం తనకు కలుగుతున్నదన్నారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే సమ్మక్క–సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు నా తరపున ప్రత్యర్థితో యుద్ధం చేస్తున్నట్లు అనిపిస్తున్నదన్నారు. తనకంటూ ఏ కుటుంబం, ఏ కోరికలు లేవని, ఇచ్చిన మాట కోసం సచ్చే దాక పని చేసే తత్వమే తనలో ఉందని తెలిపారు. అవ్వా, అయ్యా లేరని, వారు మాట నిలబెట్టుకునే తత్వాన్ని తనకు ఇచ్చారన్నారు. ప్రజలందరి అశీస్సులు ఉండాలని, తనను సాదుకున్న, సంపుకున్న మీరేనని అన్నారు. ఇయాల కొంత మంది సీఎం కేసీఆర్ ఏం చేశాడని అడుగుతున్నారని, అందరు వెక్కిరిస్తుంటే ఒక్కడై నిలిచి తెలంగాణను తెచ్చాడని అన్నారు. తెలంగాణ పల్లెలన్నీ తిరిగి వారు పడుతున్న గోస చూసి వారి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే అయినోళ్లు వెనుకపడిన ఈ ప్రాంతం కోసం ఏ నాడూ ఆలోచించలేదని, కానీ, సీఎం కేసీఆర్ ఈ ప్రాంతం కోసం ఆలోచించి ములుగును జిల్లా, మున్సిపాలిటీగా చేశాడన్నారు. మల్లంపల్లిని మండలం చేశారని, ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్ చేశారని తెలిపారు. దీంతో పాటు మెడికల్ కళాశాల ఇచ్చాడని, వైద్యాన్ని సైతం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని వివరించారు. రాష్ట్రంలోని హెల్త్ ప్రొఫైల్‌ను ములుగు నుంచి మొదలు పెట్టారని తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇవన్నీ కనిపించడంలేదా అని ప్రశ్నించారు. మా గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. ములుగు నియోజకవర్గంపై సీఎం కేసీఆర్ ఎంతో ప్రేమ చూపారని, మరింత ప్రేమ చూపించి అభివృద్ధి చేయాలని కోరారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నం బర్–1 స్థాయికి తీసుకెళ్లాలని ప్రజల తరపున నాగజ్యోతి సీఎంను కోరా రు. సభలో ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు వీరమల్ల ప్రకాశ్‌రావు, ఏరువ సతీశ్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్, మానుకోట మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్ యాదవ్, జడ్పీటీసీ భవాని పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832

NTW-321472

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## పొలాల వద్ద పడిగాపులు తప్పవు



కేసముద్రం : పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ పొలాల వద్ద పడిగాపులు తప్పవు. నాటి రోజులు ఇంకా కళ్ల ముందే ఉన్నాయి. రాత్రి కరెంటు, లో వోల్టేజీ సమస్యతో చాలా ఇబ్బందులు పడ్డాం. కరెంటు సరఫరాకు అనుగుణంగా సబ్‌స్టేషన్లు లేక రైతులందరూ ఒకేసారి మోటర్లు ఆన్ చేయడంతో లోడ్ పడి ట్రాన్‌ఫార్మర్లు కాలిపోయేవి. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు సమస్యలు పూర్తిగా తప్పినయి. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్య పెంచి 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇస్తున్నారు. వీలున్నపుడు పొలం కాడికి పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. సాగు నీరు, పెట్టుబడికి డబ్బులు, 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో ఏటా రెండు పంటలు సంతోషంగా పండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేనట్టున్నది. 3 గంటల కరెంటు.. 10 హెచ్‌పీ మోటర్లు అంటూ ఏవేవో మాట్లాడుతున్నడు. కాంగ్రెస్ హామీలను నమ్మిమోసపోతే గోతిలో పడుతం. మళ్లీ పాత రోజులు వస్తయి.

– పూజరి సత్యనారాయణ, కల్వల రైతు



## దళారులు పుట్టుకొస్తరు..

కేసముద్రం: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణిని తీసేస్తే మళ్లీ దళారీ వ్యవస్థ పుట్టకొస్తుంది. గతంలో భూములు కొన్నా, అమ్మినా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చాలా రోజులు పట్టేది. పైరవీ కారులుంటేనే పని అయ్యేది. కొంత మంది అధికారులు కావాలనే భూ రికార్డులు, పేర్లు మార్చేవారు. మధ్యవర్తులను పట్టుకొని ముడుపులు ముట్టచెబితనే భూ సమస్యలు పరిష్కారమయ్యేవి. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏండ్ల తరబడి తిరగాల్సిన దుస్థితి ఉండేది. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత భూ సమస్య లేవు. ధరణితో రైతుల భూములకు రక్షణ దొరికింది. భూమి కొన్నా, అమ్మినా మధ్యవర్తి ప్రమయం లేకుండానే తహసీల్దార్ ఆఫీస్‌లో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయి. మళ్లీ దిక్కుమాలిన కాంగ్రెస్ వస్తే దళారులు పెరిగిన రైతులకు నష్టం కలుగుతుంది.

– భూక్యా భద్రు, కేసముద్రం

## ధరణితో భూములకు భరోసా

మహబూబాబాద్ రూరల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకొచ్చి రైతుల భూములకు భరోసా కల్పించింది. గతంలో రికార్డులు మాన్యువల్‌గా సరైన భద్రత లేకపోయింది. వీఆర్వోలు రికార్డులను రకరకాలు మార్చి రైతులు అనేక బాధలు పెట్టిండ్లు. ఒకరి భూమిని మరొకరి పేరు మీద రాసి గోస పెట్టిండ్లు. సీఎం కేసీఆర్ ధరణి తెచ్చిన తర్వాత ఆ భయాలు పోయినయి. భూములకు రక్షణ కల్పించిండ్రు. కేసీఆర్ ఆలోచన విధానం ఎంతో మంచిగా ఉంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరణి గురించి అసత్య ప్రచారాలు చేస్తున్నరు. ప్రజలు నమ్మొద్దు. ధరణి పోతే మళ్లీ ఆగమైతం. ధరణి తీసుకొచ్చిన బీఆర్ఎస్‌ను కాపాడుకుందాం.



–బానోత్ నవీన్‌నాయక్, పెద్దరామోజీ తండా

## ధరణి ఉండాల్సిందే..



ఇనుగుర్తి : సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో మా భూములు భద్రంగా ఉన్నయి. కాంగ్రెస్‌సోళ్లు వస్తే మళ్లీ పాత కాలం నాటి పద్ధతులు మొదలైతయి. పైరవీకారులు పుట్టుకొస్తరు. రికార్డులను తారుమారు చేస్తరు. ఏ పని కావాలన్నా తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తది. ధరణి తీసేస్తే తీరని నష్టం కలుగుతుంది. ఆ బాధలు పోవాలంటే ధరణి ఉండాల్సిందే. కేసీఆర్ మళ్లీ సీఎం కావాల్సిందే. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మొద్దు.

– గాడుదుల రాజన్న, రైతు, ఇనుగుర్తి

## మూడుగంటల కరెంటొద్దు...



ఇనుగుర్తి : ఎవుసానికి మూడుగంటల కరెంటు ఏం సరిపోతది. మళ్లీ పాతకాలం నాటి బాధలే పడాల్సి వస్తది. ఎద్దు, ఎవుసం చేయనోనికి ఏం తెలుసులు మా కష్టాలు. సీఎం కేసీఆర్‌కు మా రైతుల బాధలు తెలుసు కాబట్టే 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నడు. సంతోషంగా ఏటా రెండు పంటలు పండిస్తున్నం. కాంగ్రెసోళ్లు చెప్పే మాటలను రైతులెవరూ నమ్మొద్దు. 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి.

– ఆది చందు, రైతు, చిన్నముప్పారం